
# సుండిపెంటలో.. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



శ్రీశైలంప్రాజెక్టు, జనవరి21, ప్రభాతవార్త

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం, శ్రీశైలం మండల ం, సుండిపెంట గ్రామంలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. బుదువారంనాడు సా ్థనిక అంబేద్కర్ సెంటర్ నుండి ఇరువైపుల ఉన్న దుఖాణాల అక్రమణల తొలగింపు పనులు జేసిపితో జరిగాయి. రోడ్ల విస్తరణ పనుల్లో బాగంగా వ్యాపారస్థులు అక్రమణల తొలగింపు పనులను వేగం చేసుకుంటున్నారు. సుండిపెంటలో ప్రధాన రహదారులు గుంతలు పడి కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈక్రమంలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి చొరవతో రూ.5కోట్ల నిధులు నూతన రోడ్ల నిర్మాణ పనులకు మంజూరు చేయించడం జరిగింది. ఈ నేపధ్యంలోనే నూతన రోడ్ల నిర్మాణ పనులను చేసుకునేందుకు అవకాశం లబించింది. ఎట్టకేలకు రోడ్ల విస్తరణ పనులు కాలనీలో ప్రారంభం కావడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనుల సందర్భంగా వాహనాల రాకపోకలకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సుండిపెంట సిఐ గంటా సుబ్బారావు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి స్వయన పరిశీలించారు. ఈ రోడ్ల విస్తరణ పనుల్లో స్థానిక తేదేపా నాయకులు నాగేళ్ల సురేష్, ఉమామహేశ్వరరావు, మల్లేష్, సుబ్బారెడ్డి, జావేద్ తదితరులు ఉన్నారు.

# పంచాయతీ నిధులపై.. సర్పంచుల కన్ను..!




- మార్చిలో ముగియనున్న సర్పంచుల పదవీకాలం
- అడ్డగోలుగా బిల్లులు చేర్చాలంటూ అధికారులపై ఒత్తిడి
- 15వ ఆర్థిక సంఘం నిధులు కాజేసేందుకు.. సర్పంచులు ఎత్తుగడలు

**గ్రామ పంచాయతీల్లోని నిధులపై కన్నుపడింది. మార్చి నెలలో సర్పంచుల పదవీకాలం ముగియనుండడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు ఎలాగైనా కాజేయాలని సర్పంచులు ఎత్తుగడలు వేస్తున్నారు. చేసిన పనులకు, చేయని పనులకు కూడా బిల్లులు చేయాలని పంచాయతీ అధికారులపై ఒత్తిళ్లు చేస్తున్నారు. ఆర్థిక సంఘం నిధుల ఖర్చుపై ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేయడం, అక్రమార్కుల గుండెల్లో హడల్ పుట్టించింది. దీంతో పంచాయతీ అధికారులు బిల్లులు పెట్టేందుకు జంకుతున్నారు. చేసిన పనులకు, చేయని పనులకు బిల్లులు పెడితే వాటా ఇస్తామని, ఎలాగైనా బిల్లులు చేయాలని అధికారులపై సర్పంచులు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. మండలంలో నిధుల గోల్‌మాల్‌కు తీవ్ర ప్రయత్నాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే...**

**హాలహర్వి, జనవరి 21, ప్రభాతవార్త;** మండలంలోని 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3 కోట్లు పైనే మంజూరయ్యాయి. ఆనిధుల్లో మండలం లోని కొన్ని గ్రామాల్లో తూతూ మంత్రంగా పనులు చేసి కొంతమంది సర్పంచులు నిధులు కాజేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయం మండలంలో చర్చనీయాంశమైంది.

**చర్యలు తప్పవు**

**- వరలక్ష్మీ, ఎంపీడీఓ, హాలహర్వి**

పంచాయతీ నిధులు వినియోగంలో అక్రమాలకు పాల్పడితే కార్యదర్శులుపై చర్యలు తప్పవు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అన్ని సక్రమంగా ఉంటే బిల్లులు మంజూరు చేయాలి. అక్రమాలకు పాల్పడినట్లు తేలితే శాఖా పరమైన చర్యలు తప్పవు.



# నాయకురాలు నిర్లక్ష్యంతో.. అచేతనంగా.. జన(సేన)..!

జనసేన

- బలోపేతం కాకుండా బలహీన పడుతున్న పార్టీ
- వైన్ షాపుల పేరిట పైసా వసూల్
- ఆమె అక్కడ.. కార్యకర్తలు ఇక్కడ
- జనసైనికుల్లో నైరాశ్యం..!
- అధిష్టానం స్పందించేనా..?



**కూటమి పార్టీల్లో ఒకటి.. ప్రభుత్వంలో భాగస్వామి.. అయిన జనసేనకు నాయకత్వ నిర్లక్ష్యంతో కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. పార్టీ ఆవిర్భవించి దశాబ్ద కాలం దాటిపోయినా ఇప్పటికే సంస్థాగతంగా బలోపేతం కాని విషయం తెలిసిందే. గ్రామ స్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు కమిటీల ఏర్పాటు అన్నది కలగా మిగిలిపోవడంతో క్రమక్రమంగా జనసైనికుల్లో నైరాశ్యం చోటుచేసుకున్న పరిస్థితి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తొలినాళ్లలో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎలాగో కుర్చీ సాధించుకోవాలని తహతహలాడిన కొంతమంది నాయకుల్లో ఇపుడు ఆ ఆరాటం మచ్చుకైనా కానరాని పరిస్థితి. ఒక్క మాటలో చెప్పాలంటే జనసైనికుల్లో స్తబ్దత రాజ్యమేలుతోన్న నేపథ్యం స్పష్టంగా తెలుస్తోంది.ఎందుకంటే ..**

**ఎమ్మిగనూరు జనవరి 20, ప్రభాతవార్త :** ఆమె కర్నూలు ఉంటూ.. కార్యకర్తలు మాత్రం ఎమ్మిగనూరులో జనసేన కార్యక్రమాలు నిర్వహించడమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఆమె దేవాదాయ శాఖ లో పదవి రావడంతో కార్యకర్తలను, నాయకులను పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీ ద్వారా మద్యం దుకాణాల కేటాయించింది. అందుకు ఆ నాయకురాలు మద్యం దుకాణాలు వచ్చేవిధంగా..


• వివరాలు 2లో


## కొలనుభారతిలో వసంత పంచమి వైభవం..!

- శ్రీశైలం దేవస్థానం దత్తతలో తొలి వేడుక
- 23న అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ
- ఈవో శ్రీనివాసరావు





**కొత్తపల్లె, జనవరి 21, ప్రభాతవార్తః** నల్లమల అటవీప్రాంతంలో సుందర ప్రకృతి ఒడిలో వెలసిన ప్రసిద్ధ సర్వసతీ క్షేత్రం శ్రీవసంత పంచమి వేడుకలకు ముస్తాబు అవుతుంది. చదువుల తల్లిపుట్టిన రోజు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 23 శుక్రవారం మాఘశుద్ధమి పంచమి నాడు కొలనుభారతి క్షేత్రంలో విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నవ్యాంధ్రలో ఉన్న ఏకైక సరస్వతీ ఆలయం అయిన కొలనుభారతి ఇటీవల శ్రీశైల దేవస్థానం దత్తత తీసుకున్న సంగతి తెలిసింది. దత్తత అనంతరం జరుగుతున్న తొలి భారీ వేడుక కావడంతో అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. అత్యంత వైభవంగా ఏర్పాట్లు వసంత పంచమి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని శ్రీశైల దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ఎం శ్రీనివాసరావు సిబ్బందిని అదేశించారు. గతంలో సరైన వసతులు లేక భక్తులు ఇబ్బందిపడేవారు. అయితే ఈసారి శ్రీశైలదేవస్థానం వారి ఆధ్వర్యంలో అన్ని హంగులతో ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తులందరికి ఉచిత దర్శనం కల్పించడంతో పాటు భారీ ఎత్తున అన్నప్రసాదన వితరణకు ఏర్పాట్లు చేశారు. గాగునీరు, పారిశుద్ధ్యం, వాహనాల పార్కింగ్ విషయంలో ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వసంత పంచమిరోజు తెల్లవారుజాము 4 గంటలకు ఆలయ ద్వారం తెరుస్తారు. మంగళవాయిద్యాల నడుమ ప్రాతకాల పూజలు నిర్వహిస్తారు. ఉదయం 5.20 గంటలకు శ్రీశైలం దేవస్థానం తరుపున కొలనుభారతి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఉదయం 6 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. తమ పిల్లల విద్యాభ్యాసం ప్రారంభించాని వచ్చే తల్లిదండ్రుల కోసం సామూహిక అక్షరాభ్యస పూజలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ వేడుకల పర్యవేక్షణ కోసం శ్రీశైల దేవస్థానం ఏఈవో ఫనిధర్ ప్రసాద్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఇప్పటికే కొలనుభారతి చేరుకున్నాయి.

## మూగలదొడ్డి లో ఘనంగా.. దేవమ్మా దేవర వేడుకలు..!



**కోసిగి, జనవరి21, ప్రభాతవార్త :** కోసిగి మండలం పరిధిలోని మూగలదొడ్డి గ్రామంలో బుదవారం నాడు దేవమ్మా దేవరా వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి మూడు సంవత్సరాల కొకసారి జరిగే దేవమ్మా గ్రామ దేవరా వేడుకలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులోభాగంగా మంగళ వారం అర్ధరాత్రి నుండి దేవరా ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. దాదాపు గా 500 కుంబాలు ఊరేగింపుగా వెళ్లి దేవమ్మా తల్లి కి మొక్కులు చేయించుకొని బలులు అర్పించారు.. ఉదయం నుండే పెద్ద ఎత్తున కుంబాలువారిగా బయలు దేరి అమ్మా వారి చెంతకు చేరి సంప్రదాయ బద్దంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవరా పండుగలో పొట్టేళ్ల కోలాహలం అంతా, ఇంతా కాదు, పోటాపోటీగా పొట్టేళ్లు పెంచి అమ్మా వారికి మొక్కుబడిగా వదిలిన పొట్టేళ్లు అమ్మా వారికి బలులు ఇచ్చారు. ఈ దేవరా పండుగ సందర్భంగా మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కోసిగి మండలం వైసీపీ ఇంచార్జ్ మురళీమోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు బెట్టప్ప గౌడ్ బసిరెడ్డి, మహేష్ సోమేశ్ ,రమేష్ లు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే తిక్కరెడ్డి తనయుడు దివాకరరెడ్డి, రాఘవేంద్ర రెడ్డి తరుపున ఆయన సోదరుడు రామకృష్ణ రెడ్డి మండల టీడీపీ నాయకులు రామిరెడ్డి, ముత్తురెడ్డి, అయ్యన్న నర్సా రెడ్డి అరివిలి వీరేశ్, జ్ఞానేశ్ లు పాల్గొని మొక్కులు తీరుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



## దాతృత్వాన్ని చాటుకున్న.. దంపతులు..!

**రాముల వారి గుడికి కోటిన్నర ఆస్తి విరాళం..!**

**ఆస్తుల కోసం హత్యలు చేస్తున్నారు. డబ్బుల కోసం అన్నదమ్ములు, బంధువులు ఘర్షణలు పడుతున్న కాలమిది. మానవత్వం వంట కలిసి పోతున్న మంట కలిసి పోతున్న కాలంలో దాతత్వం కనుమరుగవుతున్న దారుణంలో కోటిన్నర రూపాయల ఆస్తిని శ్రీరాముల వారి గుడికి విరాళంగా ఇచ్చి దాన గుణాన్ని దంపతులు నిరూపించిన ఉదంతాం ప్యాపిలి మండలంలోని జలదుర్గం గ్రామంలో చోటుచేసుకుంది.**



**ప్యాపిలి జనవరి21 ప్రభాతవార్త:** దాదాపు కోటిన్నర విలువ జలదుర్గం గ్రామానికి చెందిన బొచ్చు పెద్ద వీరభద్రుడు, వెంకటేశ్వరమ్మ దంపతులు ఏకంగా కోటిన్నర రూపాయల విలువచేసే ఎనిమిది ఎకరాల పొలాన్ని రాములోరి గుడికి విరాళంగా అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. మాధవరం గ్రామానికి చెందిన రాముల గుడికి ఎనిమిది ఎకరాలు పొలం రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సందర్భంగా దా తబొచ్చు పెద్ద వీరభద్రుడు మాట్లాడుతూ తమకు పిల్లలు లేనందువలన శ్రీరాములు గుడికి విరాళం ఇచ్చామని తెలిపారు. మా తండ్రికి ముగ్గురం కుమారుల మని, తాను పెద్ద కుమారుడినని, నాకు ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారన్నారు. మా మంచి చెడ్డను ఎవరు చూడలేదని మమ్మల్ని పట్టించుకునే వారు లేరని పేర్కొన్నారు. నా భార్య మానసిక రోగిగా ఉండడంతో ఆస్తిని భగవంతుడు శ్రీరాముడికి విరాళంగా ఇచ్చామని వారు తెలిపారు. శ్రీరాముల ఆలయానికి ఆస్తిని ఇచ్చిన దంపతులను గ్రామస్తులు అభినందించారు..

# ఇళ్ళ నిర్మాణాలు.. వేగవంతం కావాలి

**: ఉగాది నాటికి 14వేల ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**ఆదోని జనవరి, 21 ప్రభాతవార్త :** జిల్లాలో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం కావాలని, ఉగాది నాటికి 14 వేల ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు.. బుధవారం ఆదోని మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజన్ లో ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి తో కలిసి మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, ఏజెన్సీ లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణాల లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఉగాది నాటికి మొత్తం 14,400 గృహ నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1 2తో పాటు ఇప్పటికే ప్రారంభమైన అన్ని గృహ నిర్మాణాలను మార్చి నెలాఖరు నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా, ఏజెన్సీలతో సమన్వయం చేసుకుని పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్దిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి ప్రోత్సాహం, అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం ప్రతి దశకు సంబంధించిన నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నదని, ఆ సమాచారాన్ని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి ప్రజల నుండి పాజిటివ్ గా ఫీడ్‌బ్యాక్ రావాలన్నారు. అలాగే గృహ నిర్మాణాలకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం పొదుపు సంఘాల ద్వారా రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి



నిర్మాణం ఏ దశలో ఉందో క్షేత్రస్థాయిలో పరిశీలించి, వేగవంతమైన పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇంటి నిర్మాణాల్లో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, క్వాలిటీ తనిఖీలు నిర్వహించి మంచి ప్రమాణాలతో గృహాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన గడువులోపు గృహ నిర్మాణాల లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. :జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ గృహ నిర్మాణాల పురోగతిని రాష్ట్ర స్థాయిలో ప్రతిరోజూ సమీక్ష నిర్వహిస్తూ క్షుణ్ణంగా పర్యవేక్షణ జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో కూడా గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కడా ఆలస్యం లేకుండా పనులు ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటినుండి క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణాలను నిరంతరం పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న ఇళ్లను గరిష్టంగా రెండు నెలల లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆదోని రూరల్, ఆదోని అర్బన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సుమారు 2,000 గృహ నిర్మాణాలను ప్రాధాన్యతగా భావించి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కరించడంతో పాటు, నిర్మాణ సామగ్రి సరఫరా, నిధుల విడుదల, సాంకేతిక సహకారం వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆదోని డివిజన్ లో ఉన్న ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లు, కన్స్రక్షన్ ఏజెన్సీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో సమీక్షించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ చిరంజీవి , ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, ఎంపిడిఓ లు, హౌసింగ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కన్స్రక్షన్ ఏజెన్సీ ల ప్రతి నిధులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి .. భరత్ గ్యాస్ లారీ బోల్తా

**పాములపాడు, జనవరి 21, ప్రభాతవార్తః**

పాములపాడు మండలం యర్రగూడూరు గ్రామ సమీపంలో 340-సీ జాతీయ రహదారిపై అదుపుతప్పి భారత్ గ్యాస్ లారీ బుధవారం సాయంత్రం బోల్తాపడింది. భరత్ గ్యాస్ లారీ కొత్తపల్లి మండలంలోని భరత్ గ్యాస ఏజెన్సీకి గ్యాస్‌లను అన్‌లోడ్‌చేసి తిరిగి కర్నూలుకు వెళ్తున్న క్రమంలో ఈఘటన జరిగింది, బోల్తాపడిన ఘటనలో డ్రైవర్, క్లినర్‌కు స్వల్పగాయాలుకాగ సంఘటన స్థలానికి పాములపాడు ఎస్ఐ తిరుపాలు చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.



## పట్టాదారు పాస్ పుస్తకాలను పరిశీలించిన.. జిల్లా కలెక్టర్

**ఎమ్మిగనూరు, జనవరి 21ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండలం కలగొట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పట్టాదార పుస్తకాల శిబిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఏ విధంగా డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాన్ని ఎలా తయారు చేశారని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు డ్రాఫ్ట్ పాస్ పుస్తకాల గురించి క్షుణ్ణంగా వారికి అర్థమయ్యేలాగా వివరించాలని అందులోని పేరు, పొలం విస్తీర్ణం పేరులోని ఏమైనా పొరపాట్లు ఉన్నాయా, విస్తీర్ణంలో తేడాలు ఉన్నాయా అన్న వివరాలు రైతు పరిశీలించుకునే విధంగా వివరించాలని సిబ్బందిని ఆదేశించారు. రైతుల ఆమోదం తర్వాతనే పట్టాదారు పాసుపుస్తకం ప్రింటింగ్ జరగాలని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం డ్రాఫ్ట్ కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సులకు హెడ్ నర్సులుగా పదోన్నతులు

**కర్నూలు హాస్పిటల్ జనవరి 21 ప్రభాతవార్త :**

కడప రీజినల్ వైద్యశాలలో బుధవారం ఆర్.డి.ఏ. రామగేశ్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 38 మంది స్టాఫ్ నర్సులకు హెడ్ నర్సులుగా పదోన్నతులు కల్పించడంతో పాటు, వారిలో 38 మందికి కేటాయింపు (పోస్టింగ్) ఉత్తర్వులు అందజేశారు. పదోన్నతులు పొందిన వారిలో ఎన్.జి. (టౌన్ జీజీహెచ్), కే. మోలాలమ్మ (జీజీహెచ్), బి. ప్రమీలమ్మ(జోనల్ జీజీహెచ్), ఎం. కళారాణి (టౌన్ జీజీహెచ్), ఆర్. వెంకటేశ్వరమ్మ, కే. రంగమ్మ (సిహెచ్‌సి నుండి కడప జీజీహెచ్‌కు బదిలీ) బి సుశీల కర్నూలు జిహెచ్ నుంచి నంద్యాల జిజిహెచ్కు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ నర్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు లీలావతి, సి. బంగారి, ఉసాదంస్థ రాలు, వాంతిభవాణి, కారభింరి, లక్ష్మి తదితరులు పాల్గొని పదోన్నతి పొందిన నర్సులకు అభినందనలు తెలిపారు.



# పరిశుబ్రత అనేది నేటిది కాదు.. నాటి మరుగు దొడ్ల నిర్మాణంతో మొదలైంది..!



**కోవెలకుంట్ల, జనవరి 21, ప్రభాతవార్త :** జుగ్రామల్లో తడిచెత్త, పొడి చెత్త సేకరణ వల్ల వివిధ ప్రయోజనాలు ఉన్నాయని ఎవరు వాటిని గురించి విసుగు చెంద వద్దని నేటి పారిశుద్య పనులు నాటి మరుగుదొడ్ల నిర్మాణము చేపట్టిన నాటిదేనని స్టేట్ అజ్వవర్ అన్వర్ హత్ అన్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని చెత్త కేంద్రములో మూడు రోజుల పాటు నిర్వహించే 8మండలాల కార్యక్రమము కోవెలకుంట్ల, డిప్యుటి యంపిడిఓ ప్రకాశ్‌నాయుడు సారథ్యలో నిర్వహించారు ఇందు లో స్టేట్ అజ్వవర్ అన్వర్ హత్ పాల్గొని ప్రసంగిస్తు చాలా మంది పొడి చెత్త తడి చెత్త వల్ల సంపద సృష్టించడము చాలా ఇబ్బందులు ఉంటాయో అనుకుంటున్నారు. కాని మనకు ఇది కొత్తది కాదని నాడు మీరు విడిఓలగా ఉన్న సమయం లో ప్రతి ఇంటికి మరుగు దొడ్డి నిర్మాణము దగ్గరుండి కట్టించాలమని నేడు కాలానుగుణముగా బయటున్న మరుగు దొడ్డి కాస్త ఇంట్లోకి చివరకు మనబెడ్‌రూం పక్కలోకి వచ్చిందని చెప్పారు. అందుకు చెత్త సంపదను సృష్టించడము గొప్ప విషయం కాదని ఇక్కడ కోవెలకుంట్ల ఉన్న ఈ చెత్త సంపద కేంద్రము ఎలా అహ్లాదకరముగా మీరే చూస్తు న్నారని చెప్పారు. కావున ప్రతి ఈఓ, పంచాయితీ సెక్రటరీలు ఈ చెత్త కేంద్రములో సంపదను సృష్టించి గ్రామాల అదాయాన్నిఇ పెంచాలఅన్నారు. అదిఎలా అంటే మన సంపద కేంద్రములో మనము తయారు చేసిన పకృతి ఎరువును రైతులకు విక్రయించి అదాము పొందవచ్చని అలాగే ఈ ఈ కాంపోస్టు ఎరువుతో మన కేంద్రము వద్దనే కూరగాయలు పండించి వాటిని పాఠశాలు, అంగన్ వాడీలకు ఇలా ఒక్కరేమి అంతటా విక్రయిం చడానిక వీలు ఉందని చెప్పారు.కోవెలకుంట్ల డిప్యుటి యంపిడిఓ ప్రకావ్ నాయుడు మాట్లా డుతూ కోవెలకుంట్ల పట్టణంలోకొందరు బుడగ జంగాల మహిళలు పట్టణంలోని పొడి, తడి చెత్తను సేకరించకుని వెళ్లుతుండగా వారిని మందలించానని మా గ్రామానికి సంబందించి సంపదను మీరు హరించుకుని పోతూ ఇతరకు అమ్మి సోమ్ము చేసుకుంటున్నారని ఇది మంచి పద్దతి కాదని మా బ్యాడ్ అంబాజిటర్లు ఉన్నారని చెప్పాను సంజామల డిప్యుటియంపిడి రాదికారెడ్డి, బనగానపల్లె డిప్యుటి యండిపిఓ బాలాంజనేయులు ఇతర అరుమండలాల డిప్యుటి యంపిడిఓలు, పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.



## నాయకురాలు నిర్లక్ష్యంతో.. అచేతనంగా.. జన(సేన)..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చేస్తానని కార్యకర్తల దగ్గర లక్షల్లో వసూలు చేసినట్లు కార్యకర్తలు ఫోన్ పే ద్వారా వేసిన డబ్బులే ఇందుకు సాక్ష్యంగా చెప్పవచ్చు అంటున్నారు జనసేన నాయకులు. మద్యం దుకాణాలు దక్కని కార్యకర్తలు గట్టిగా ప్రశ్నించగా వారికి తిరిగి సగం డబ్బులు పంపినట్లు సమాచారం. అంతేకాకుండా నాయకురాలు వర్గానికి చెందిన నందవరం మండలం అధ్యక్షులు అని చెప్పుకుంటూ ఓ నాయకుడు పార్టీ ప్రారంభించి అందులో మద్యం అమ్మకాలు చేసిన సంఘటనలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది. గొనెగండ్ల మండలంలో మార్కెట్ యార్డ్ మార్కెట్ డైరెక్టర్ పదవి ఇప్పించి పార్టీ పెద్దల పేరు చెప్పి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అన్నింటికీ మించి ఎమ్మిగనూరు పార్టీని ముందుకు నడిపించే నాధుడు కరువవ్వడంతో జనసైనికుల్లో నిరుత్సాహం అలముకుందని చెప్పవచ్చు. జనసేన పార్టీ ఆవిర్భవించి దశాబ్ద కాలం దాటిపోయినా అధిష్టానం ఆ మెరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో సర్వత్రా స్తబ్దత నెలకొందని చెప్పవచ్చు. కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్యేల స్థానాన్ని కైవసం చేసుకున్న నియోజకవర్గంలో మినహా జనసేన శ్రేణుల్లో ఆ సందడి ఎక్కడా మచ్చుకైనా కానరాని పరిస్థితి. వాస్తవానికి జనసేన జిల్లా అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారి సంఖ్య భారీగా లేకపోయినప్పటికి సోలిడ్ గా అర్హత వున్నవారు ఒకరిద్దరు లేకపోలేదు. వా స్తవానికి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పార్టీని నడిపించడమంటే ఆర్థికంగా శక్తివంతులు కావాలన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు. అటువంటి అర్హత కలిగిన వారు ఒక్కరే వుండడం వల్ల ఎమ్మిగనూరు ఇంచార్జ్ పీఠం ఎవరికి కట్టబెట్టాలన్నా అధిష్టానానికి పెద్ద సమస్య ఏమీ వుండదు. కానీ జనసేన అధిష్టానం పార్టీని బలోపేతం చేసే దిశగా యోచించని నేపథ్యం. దీంతో క్రమక్రమంగా జనసైనికులను నైరాశ్యం ఆవహిస్తున్న పరిస్థితి, మరోవైపు జనసేన నాయకత్వాన్ని ఆశిస్తున్న వారికి అధిష్టానం నుంచి ఎటువంటి భరోసా లేక పోవడంతో ఏది జరిగితే అదే జరుగుతుందన్న చందంగా అంతా అచేతనంగా ముందుకేగుతున్న పరిస్థితి. మరి అధిష్టానం ఇప్పటికైనా ఎమ్మిగనూరు నియోజకవర్గం పై కనులు తెరుస్తుందో? లేదో? వేచి చ

## బాల్యవివాహాలు అరికట్టడం మనందరి బాధ్యత..!



**మహానంది, జనవరి 21, ప్రభాతవార్తః** బాల్యవివాహాలు అరికట్టడం మనందరి బాధ్యతని మహానందీశ్వరదేవస్థానం ఏఈవో మధు తెలిపారు. బుధవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తోట కవిత ఆధ్వర్యంలో బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహరహిత భారతదేశం 100 రోజుల అవగాహన కార్యక్రమం రెండవ స్పెల్‌లో భాగంగా ఆలయాలు, చర్చిలు, మసీదుల్లో అవగాహన కార్యక్రమం నిర్వ హిస్తున్నారు. అందులో భాగంగా మహానంది పుణ్యక్షేత్రంలో బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషిచేయాలని, ఆది మనందరి సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. వివాహ రహిత ముక్త్ భారత్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి ఎల్‌సిపివో సుదర్శన్‌రెడ్డి ప్రొటెక్షన్ అఫీసర్ నాన్ ఇన్సిట్యూషనల్ కేర్ దర్గయ్య, ఏఎస్ఐ మౌలాలిలు మాట్లాడుతూ మహానంది పుణ్యక్షేత్రంలో బాల్యవివాహాలు జరగకుండా చూడాలని ఒకవేళ జరుగుతున్నట్లయితే వెంటనే టోల్‌ఫ్రీ నం.1098, 100కి గానీ కాల్‌చేయాలని బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను, ఫోక్సో చట్టం గురించి తెలియజేశారు. ఈదురాచారాన్ని రూపుమాపడంలో ప్రతిఒక్కరు కృషిచేయాలని అక్కడికి విచ్చేసిన భక్తులకు, పురోహితులకు మల్లిఖార్జునస్వామి, పవన్‌స్వామి, అక్కడి సిబ్బందికి అవగాహన కల్పించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఆలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, పుష్పలత, ఒకులా దేవి పాల్గొనా న్నరు.

## సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన టీడీపీ మండల అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి

**కొలిమిగుండ్ల, జనవరి 21, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వాసుపత్రి పక్కనున్న వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకునే భాగంగా కొలిమిగుండ్ల గ్రామంలో టీడీపీ కమిటీ ఆహ్వానం మేరకు మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి సీసీరోడ్డుకు భూమిపూజ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడివో దస్తగిరి బాబు, మండల ప్రచారకార్యదర్శి శివరామిరెడ్డి, ఏఈ అన్వర్ బాష, మరియు గ్రామ టీడీపీ కమిటీ సభ్యులు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు-2026






**కర్నూలు మున్సిపల్, జనవరి 21, ప్రభాతవార్తః** జాతీయ రోడ్డ భద్రతా వారోత్సవాల సందర్భంగా ఉప రవాణా కమిషనర్ ఆధ్వర్యంలో బుధవారం ఆశోకా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రత గురించి వివరిస్తు ఏవైనా పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లె సామర్థ్యం ఎక్కువగా మహిళలకే ఉంటుందని కొన్ని దేశాల్లో యుద్దంలోజరిగే మరణాల కన్నా మనదేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. 2023-24లో 1.77 లక్షల మంది రోడ్డు ప్రమాదాల వల్ల చనిపోయారని తెలిపారు. ఈసందర్భంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కోసం లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఓపిగ్గా డ్రైవింగ్ చేయాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలని హెల్మెట్, సీట్‌బెల్టు ధరించడం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మోటార్ ట్రాన్స్‌పోర్టు అధికారులు కె రవీంద్రకుమార్, ఆర్వి మధుసూధన్, వి బాబు కిశోర్, రవాణాశాఖాధికారులు, కర్నూలు లయనన డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, లీగల్ సర్వీసు యూనిట్ మెంబరు, హెచ్ఓడి ఆశోక్, ఎస్ మన్సూరుద్దిన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## కిడ్నీబాధితుడికి ఆర్థికసాయం



**మహానంది, జనవరి 21, ప్రభాతవార్తః** కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి తనవంతు సహాయంగా ఆర్థికసాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్న తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జీ నరాల చంద్ర మౌళీశ్వర్‌రెడ్డి. మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బాల నరసింహుడు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఉదయానంద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి ఆర్థికసాయంగా రూ.10 వేలు అందజేశారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డితో మాట్లాడి సిఎం రిలీఫ్ ఫండ్ తెప్పిస్తామని తెలిపారు. బాధిత కుటుబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి డిజిటల్ వెయిట్ మిషన్ విరాళం



**పాములపాడు, జనవరి 21, ప్రభాతవార్తః** లింగాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-2కు అదే గ్రామానికి చెందిన నవీన్‌కుమార్ గౌడ్ డిజిటల్ వేయిట్ మిషన్‌ను విరాళంగా అందజేశారు. పిల్లల బరువులు చూసు కునేందుకు ఈమిషన్ ఉపయోపడుతన్నట్లు నవీన్‌కుమార్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు నావంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. టీచర్ రమాదేవి నవీన్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్.డి.




**నందికొట్కూరు, జనవరి 21, ప్రభాతవార్త:** నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయాన్ని అనంతపురం రీజినల్ డైరెక్టర్ జి.నాగరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో రికార్డులను పరిశీలించి, పట్టణంలో ఇంటిపన్నులు, నీటి పన్నులు వసూళ్ళను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారించాలన్నారు. సచివాలయ సిబ్బంది, అడ్మిన్లు, శానిటేషన్ సెక్రటరీలు, ప్లానర్స్‌తో సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టణానికి సంభంధించిన కంపోస్ట్ యాడ్‌లో ఉన్న లెగసి వేస్ట్‌ను పరిశీలించారు. కాలనీలలో నూతనంగా వేస్తున్న డ్రైనేజీలను ఆయన పరిశీలించారు. డిఈ నాసిర్, టిపిఓ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 23న వీధి కుక్కలను పట్టి సంరక్షణా కేంద్రాలకు తరలింపు



**పత్తికొండ,జనవరి 21, ప్రభాతవార్త:** ఈ నెల 23 నుండి పట్టణంలోని వీధి కుక్కలను పట్టి సంరక్షణా కేంద్రానికి తరలిస్తున్నట్లు గ్రామపంచాయితీ ఈవో నరసింహులు తెలిపారు. తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతు పట్టణంలో వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతు మనుషులపై దాడులు చేస్తూ తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, వీధి కుక్కలకు వ్యాధులు వచ్చాయని స్తానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వాటిని పట్టి తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాలి



**జూపాడుబంగ్లా, జనవరి 21, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో తక్షణమే ఉపాధి హామీ పనులు కల్పించాలని పనులు లేక పోవడంతో వలసలు పెరిగే అవకాశం ఉందని తక్షణమే పనులు చూపాలని కోరుతు సిపిఐ జిల్లా కార్యదర్గ సభ్యులు ఎం.రమేష్‌బాబు డిమాండ్ చేశారు. బుధవారం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాటాల్డఉతు మండలంలో అనేక గ్రామాలలో ఇప్పటికి ఉపాధి పనులు ప్రారంభించలేదని దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పనులు చేపట్టాలన్నారు, మండలంలో ఉన్న ఫీల్డు అసిస్టెంట్లు పనులు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పుడు పనులు కల్పిస్తే గ్రామీణ ప్రాంతాల్లో వలసలు ఆగిపోతాయని లేని పక్షంలో ఇతర ప్రాంతాలకు ఉపాది నిమిత్తం ప్రజలు వెళ్ళి పోయే అవకాశం ఉందన్నారు,. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మగ్భుల్‌బాష, పుల్లయ్య, రాజు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం



**తుగ్గలి, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మాల వారాది కాముడు(56) బుధవారం ఆనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఆ గ్రామ స్తానిక టిడిపి యువ నాయకులు మిద్దె రవికుమార్ యాదవ్, మిద్దె వెంకటేష్ యాదవ్, సంఘాల బాలన్నలు మృతిని ఇంటికి వెళ్ళి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం మిద్దె బ్రదర్స్ రూ. 5వేలు నగదు అందజేశారు. టిడిపి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు నాగరాజు పాల్గొన్నారు.

## న్యాయస్థానాన్ని అవమానించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి




**పత్తికొండ, జనవరి 21, ప్రభాతవార్త:** న్యాయస్థానాన్ని అవమానించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని న్యాయవాదుల ధర్నా 27వ రోజు కొనసాగింది. న్యాయవదులు రవిప్రకాష్, ఐఏఎల్ జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య, నా య్యవాది నరసింహాయ్య ఆచారి డిమాండ్ చేశారు. బుధవారం పత్తికొండలో న్యాయవాదులు స్తానిక కోర్టు ప్రాంగణంలో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కోర్టు విధులకు భంగం కలిగే విధంగా న్యాయ వ్యవస్థపై దాడిలో భాగమే లొంగి పోవడానికి వచ్చిన ముద్దాయిని ధౌర్జన్యంగా బలవంతంగా లాకెళ్ళి పోవడం సమంజసం కాదన్నారు. కోర్టు దిక్కరణకు పాల్పడిన పోలీసులపై ఎలాంటి చర్యలు లేక పోవడం సిగ్గుచేటన్నారు. ఆర్టికల్ 21ని ధుర్వినియోగ పరిచిన పోలీసు అధికారులపై చర్యలకు వారు డిమాండ్ చేశారు. చర్యలు తీసుకొనక పోతే తదుపరి భవిష్యత్ కార్యాచరణతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి చేసిన డాక్టర్



**పత్తికొండ, జనవరి 21, ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో స్టేట్ టీచర్స్ యూనియన (ఎస్టీయు) తయారు చేసిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ పుస్తకాలను స్తానిక దంత వైద్య నిపుణులు డాక్టర్.రాజశేఖర్ వాటిని కొనుగోలు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి సమక్షంలో విద్యార్థినీలకు ఉచితంగా పంపిణి చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాట్లాడుతు స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని పట్టుదలతో చదివి అందరే మంచి మార్కులతో ఉత్తీర్ణతను సాధించాలని తెలిపారు. ఉచితంగా పుస్తకాలను పంపిణి చేసిన డాక్టర్. రాజశేఖర్ దాతృత్వ గుణాన్ని అభినంధిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్.మాట్లాడుతు ప్రస్తుతం పదవ తరగతి ముగింపు దశలో ఉన్నదని సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకొని అందరూ ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఎస్టీయు సీనియర్ నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, వేంకటేశ్వర్‌రెడ్డి, ఇక్బాల్ హుస్సేన్, ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి రాంమోహాన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు చంద్రశేఖర్ జిల్లా కౌన్సిలర్ బలరాముడు, మండల అధ్యక్షప్రధాన కార్యదర్శిలు నాగరాజు, మారుతి,మండల మహిళా కన్వీనర్ సరస్వతి, మండ్ల వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 21, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం ఉదయం సాక్షిగణపతిస్వామివారికి విశేష అభిషేకం నిర్వహించింది.కాగా ప్రతి బుదువారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సా క్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ,ఫలుఫలోదాకాలతోనూ,హరిద్రోదకం,శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## నూతన జాతీయ విద్యావిధానం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుంది..

**కర్నూలు విద్య, జనవరి 21, ప్రభాతవార్తః** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)-2020 దేశంలోని ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి విద్యను పూర్తిగా ప్రైవేటీకరణ వ్యాపారీకరణ వైపు నెట్టుతోందని ఆల్ ఇండియా సేవ్ ఎడు య్కేషన్ కమిటీ (ఏఐఎస్ఈసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి రామశేషయ్య తీవ్రంగా విమర్శించారు. ఎన్ఈపీ-2020కు ప్రత్యామ్నాయంగా పీపుల్స్ ఎడు య్కేషన్ పాలసీ (పీఈపీ-2026)అమోదానికై నేషనల్ పీపుల్స్ పార్లమెంటు జయప్రదం చేయాలని నగరంలోని సీఆర్ఆర్ మున్సిపల్ హైస్కూల్ నందు క్యాలండర్ అవిష్కరించారు. ఈసందర్భంగా డి రామశేషయ్య మాట్లాడుతూ ప్రజలతో చర్చించకుండా పార్లమెంటు అమోదం లేకుండా ఈవిధానాన్ని అమలుచేయడం రాజ్యాంగ విరుద్దమని దీని వల్ల పేద మధ్య తరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఏఐఎస్ఈసీ జిల్లా ఉపాధ్యక్షుడు టి వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్య ప్రభుత్వ బాధ్యతగా కొనసాగాలని, విద్యకు తగిన నిధులు కేటాయించాలని ప్రైవేటీకరణకు అడ్డుకట్టవేయాలని డిమాండ్ చేస్తు నేషనల్ పీపుల్స్ పార్లమెంటుకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఈసీ జిల్లా కార్యదర్శి వి హరిష్‌కుమార్‌రెడ్డి, సురేష్, మల్లేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం

**- వ్యవసాయ అధికారి సుమతి**



**రుద్రవరం,, జనవరి 21, ప్రభాతవార్తః** సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం రుద్రవరంలో వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో సుమతి ఎంపీడివో భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండలంలోని 10 గ్రామాల్లో రైతులకు ఉచితంగా ఎలుకల నివారణకు బ్రోమోడయోలిన్ అనే మందును ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈసందర్భంగా రైతులనుద్దేశించి వారు మాట్లాడుతూ మండలంలోని రబీసీజన్‌కు సంబంధించి 15650 ఎకరాల్లో వరిసాగుచేయడం జరిగిందన్నారు. వరిపంటలో ప్రధానంగా ఎలుకలు ఎక్కువగా నష్టం కలుగచేయడం వల్ల దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతులు తప్పనిసరిగా ఎలుకల నివారణకు 100 గ్రాముల విషపు ఎర్రకోషం, 2 గ్రాముల బ్రోమోడయాలిన్ మందు 96 గ్రాముల నూకలు, రెండు గ్రాముల నూనెకలిపి పొలం గట్లపై ఎలుకల బొరియల వద్ద 10 గ్రాముల చొప్పున పెట్టడం ద్వారా ఎలుకలు నివారించవచ్చన్నారు. విస్తరణాధికారులు, రాజు, ఫహిమా తబస్సుం, సిబ్బంది వాసవీ, భవానీ, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణం



**రుద్రవరం, జనవరి 21, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఆర్ నాగులవరం గ్రామంలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ సహకారంతో సీసీరోడ్డు నిర్మాణం చేపట్టినట్టు టీడీపీ మండల కన్వీనర్ లింగం వెంకట రంగనాయకులు శెట్టి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడూత ఆర్ నాగులవరం గ్రామంలో ఎంపీపీ పాఠశాల సమీపంలోనీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.10 లక్షలు ఉపాధి హామి నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు సీసీ రోడ్డునిర్మించినందుకు ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ నాయకులు రెక్కల మనోహార్‌రెడ్డి, మజ్జిగ చంద్ర, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరివెళ్ల సిఐని కలిసిన రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి



**ఆళ్లగడ్డ, జనవరి 21, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని సిరివెళ ్ళ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి రాము, నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కె మధుసూధన్‌లను ఏపీ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సిరివెళ్ళమండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్‌శాఖ కీలకపాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. ప్రజలు, పోలీసుల మధ్య సమన్వయం మరింత బలపాడలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సిఐ డి రాము, ఎస్ఐ కె మధుసూధన్‌లు సానుకూలంగా స్పందించి సిరివెళ్ళ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి మావంతు సేవలు అందిస్తామన్నారు. ప్రజల సహాకారంతో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషిచేస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో శిరివెళ్ల మండల కేంద్ర సొసైటి చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి, సిరివెళ్ల మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పాలూరి శివరామిరెడ్డి, సిరివెళ్ళ నాగులచెరువు ప్రసిడెంట్ సూర రామ, శిరివెళ్ల గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై అధికారులు దృష్టిసారించాలి




**బండిఆత్మకూరు, జనవరి 21, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు మండలంలోని రైతుల సమస్యలపై వ్యవసాయ అధికారులు దృష్టిసారించాలని మండలంలోని అన్నిగ్రామ పంచాయితీల్లో యూరియా కొరత లేకుండా చూడాలని సిపిఎం పార్టీ నాయకులు రత్నమయ్య, కొళాయి స్వామి, రాజులు అన్నారు. ఈమేరకు బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బండిఆత్మకూరు మండలంలో రైతాంగం పట్ల వ్యవసాయశాఖ అంతులేని నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. అంతేకాకుండా యూరియా పంపిణి కూడ సక్రమంగా జరగడం లేదని అవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ మార్కెట్‌లో ఇష్టానుసారంగా యూరియా బస్తా రూ.500లు అమ్ముతున్నా వ్యవసాయ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం అన్నారు. అంతేకాకుండా మండలంలో జరుగుతున్న రీ సర్వేకూడ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని సర్వే అధికారులు అవినీతిమయంగా మారారని అరోపించారు. గ్రామపంచాయితీల్లో పారిశుద్యసమస్యలతో గ్రామాలు కొట్టుమిట్టాడుతున్నాయని దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తెచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజా సమస్యలపై దృష్టిసారించాలని కోరారు.

## నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారు



**బండిఆత్మకూరు, జనవరి 21, ప్రభాతవార్తః** మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో దాదాపు 60 నుంచి 80 ఆర్ఎంపీ వైద్యశాలలున్నాయి. అయితే ఈవైద్యశాలల్లో సూది మాదే మందుబిల్ల మాదే అంటూ ప్రజలను పీడిస్తు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వైద్యసేవలు అందిస్తు వారే సొంతంగా మెడికల్ షాపులు నిర్వహిస్తు వేలరూపాయలు సొమ్ముచేసుకుంటున్నారు. ఈవిషయంపై సంబంధిత వైద్యాధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉండగా పర్యవేక్షణ లోపంగా బండిఆత్మకూరు మండలంలో ఆర్ఎంపీల వైద్యం శంకర్‌దాదా ఎంబిబిఎస్‌లను తలపిస్తోంది. అయితే బుధవారం నామమాత్రంగా ప్రో గ్రామ్ అఫీసర్ కాంతరావు నాయక్ బండిఆత్మకూరులో ఆర్ఎంపి కేంద్రాలను పరిశీలించి నామమాత్రంగా సూచనలు ఇవ్వడంపై పల అరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్ఎంపిలు చేసే దందా అధికారులకు తెలిసినా నామమాత్రపు తనిఖీలు ఏమిటని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## వందమంది విద్యార్థులకు సరిపడా ప్లేట్స్‌పాఠశాలకు వితరణ



**ఆళ్లగడ్డ, జనవరి 21, ప్రభాతవార్తః** అవోపా ఆధ్వర్యంలో శాశ్వత శాశ్విత సేవా నిధి కార్యక్రమంలో భాగంగా కీ.శే.కశెట్టి మునిస్వామి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని బివిఆర్ నగర్ ఎంపీపీ పాఠశాలలో వంద మంది విద్యార్థులకు సరిపడా ప్లేట్లు మధ్యాహ్నభోజనం కొరకు పాఠశాలకు వితరణ చేశారు. ఈకార్యక్రమానికి అవోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.ప్రభాకర్, ఆయన సతీమణి సుజాతలు హాజరయి ఇదే రోజు తమ మనువడు హార్షద్ నంద్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్లేట్లు పంచి మా మనువడి జన్మదిన వేడుకలు విద్యార్థుల మధ్య జరుపుకోవడం హార్షణీయం అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి, బి కృష్ణమూర్తి, సి జగదీష్, టంగుటూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అరకు కాఫీని ప్రతి ఒక్కరు సేవించి అరోగ్యముగా జీవించండి..!

: అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు
: అరకు కాపీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి



**నంద్యాల, జనవరి 21,ప్రభాతవార్త ప్రతినిధి :** అరకు కాపీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని రాష్ట్ర న్యాయ ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండిఫరూక్ చెప్పారు. బుదవరాము కలెక్టరేట్ పిజీఅర్‌యస్ హాల్ అవరణములో రాష్ట్ర న్యాయ మైనార్టిసంక్షేమశాఖ మంత్రి యన్‌యడంఇ ఫరూక్‌జిల్లా కలెక్టరు రాజకుమారి జేసితో కార్తిక్‌తో కలిసి అరకు స్టాల్‌న్ఉ లాంచనంగా ప్రారంబించారు.ఈసందర్బముగా రాష్ట్ర న్యాయ మైనార్టి సంక్షేమశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అరకు కాఫీకి అదిక ప్రాదాన్యతనిస్తూ ప్రోత్సహించడము జరుగుతుందన్నారు. ఇది మన రాష్ట్రం నుంచి ఉత్పత్తి అవుతుందని మొదటిగా రాష్ట్రంలోని కలెక్టరు కార్యాలయంలో అరకు కాఫీ, స్టాల్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కకరు అరకు కాఫీని అల వాటు పడే విదముగా చూడాలన్నారు. అరకు కాఫీకి ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని చాలా మంది అరకు కాఫీని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఎంతో రుచికరముగా ఉండే అరకు కాఫీని ప్రతి ఒక్కరు సేవించాలన్నారు.డ్వాక్రా గ్రూపు సభ్యులకు ఉపాది వారికి కలెక్టరేట్‌లో స్థలము ఇచ్చి అరకు టీ స్టాల్ కొరకు లోన్ మంజూరు చేయించడము జరిగిందన్నారు. అరకు కాఫీ, స్టాల్ నిర్వహకులు కాపీని క్వాల్టిగా రుచి కరముగా చేసి ప్రజలకు విక్రయిం చాలన్నారు. అనంతరము కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ అరకు కాఫీకి అంతర్‌జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని ప్రతి





ఒక్కరు అరకు కాపీని సేవించి అర్యోగముగా జీవించా లన్నారు.ప్రపంచ వ్యాప్తంగా అందరి మన్ననలు ప్రశంసలు పొందిన అరకు కాపీని ప్రోత్సమించాలనేఉద్దేశ్యంముతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రతి కలెక్టరు కార్యాలయ అవరణములో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతస్వయం సహాయక సంఘంల సభ్యులలకు ఉపాది అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో డిఅర్డిఏ హర్టికల్చర్ వారి సపోర్టు తో ఈ స్టాల్ ఏర్పాటు చేయడముఏ జరిగిందని చెప్పారు. అరకు కాపీ, యూనిట్, కాస్ట్ మొత్తం 6 లక్షలు కాక అందులో 35 శాతము రాఇయతీ ఇస్తూ మిగిలిన మొత్తాన్ని బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేయడము జరిగిందన్నారు. జిల్లా నలుమూల నుండి కలెక్టరు కార్యాలయానికి వస్నున్న ప్రజాలంద్దరు అరకు కాపీని రుచియి ,రుచి రూరల్ లవ్లీ పుడ్ అక్టినిటీస్‌కు సపోర్టు ఇవావ్వలన్నారు. ఈకార్యక్రమంలో డిఅర్ఓ రామునాయక్ డిఅర్డిఎ పిడి శ్రీదరరెడ్డి డ్వాక్రామహిళతు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రధమ పౌరురాలు అంటే అంత చులకనా?

– సర్వసభ్య సమావేశానికి సమాచారం ఇవ్వడంలో అధికారుల వైఫల్యం



**బండిఆత్మకూరు, జనవరి 21, ప్రభాతవార్తః** ప్రతిమూడు నెలలకు ఒకసారి మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల అభివృద్ధిపై చర్చించడానికి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారు. ఈకార్యక్రమానికి 10 రోజులు ముందుగానే మండలంలోని మండస్థాయి అధికారులకు గ్రామసర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, నియోజకవర్గ శాసన సభ్యులకు పార్లమెంటు ఎంపీకి సమాచారం అందించాల్సిన బాధ్యత మండల అభివృద్ధి అధికారికి ఉంటుంది అయితే మంగళవారం జరిగిన సర్వసభ్యసమావేశానికి మండల పరిధిలోని జి లింగాపురం గ్రామ పంచాయితీకి చెందిన ఎస్సీ కమ్యూనిటికి చెందిన సర్పంచ్ సన్మాల రాధమ్మకు మండలస్థాయి అధికారుల నుండి గ్రామస్థాయి అధికారుల నుండి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో గ్రామ ప్రధమ పౌరురాలుపై ఇంత చులకన భావం ఏమిటని లింగాపురం గ్రామ సర ్పంచ్ రాధమ్మ అవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంపై బుధవారం సర్పంచ్ భర్త శ్రీనివాసులు, సీపీఎం నాయకులతో కలిసి మండల అభివృద్ధి గాయత్రికి ఫిర్యాదుచేశారు. గత కొన్నినెలలుగా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని మహిళా సర్పంచ్‌లకు ఇచ్చే గౌరవం ఇదేనా అని సర్పంచ్ భర్తతో పాటు ప్రజాసంఘాల నాయకులు రత్నమయ్య, రాజులు అధికారులను ప్రశ ్నించారు. అంతేకాకుండా గ్రామ పంచాయితీ 15వ ఆర్థికసంఘం నిధులు రూ.5 లక్షలు ఉన్నా వాటిని గ్రామాభివృద్ధి కోసం ఖర్చుచేద్దామని పంచాయితీ కార్యదర్శిని ఎన్నిసార్లు అడిగినా సర్పంచ్ మాటలకు విలువలేకుండా పంచాయితీ కార్యదర్శి ప్రవర్తన తీరు ఉండడంపై ఆ గ్రామ సర్పంచ్ అగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో తనను సర్పంచ్‌గా ఎన్నుకున్నారని ప్రజలకు సేవచేసుకోవడంలో, గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో పంచాయితీ అధికారులు అడ్డుకట్ట ఏమిటనీ సర్పంచ్ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సర్పంచ్‌లపై నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామపంయితీ అభివృద్ధికి అటంకం కలిగిస్తున్న అధికారులపై జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరుతున్నారు.

## డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు




**పత్తికొండ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త :** గ్రామస్థాయిలో శానిటేషన్ సమస్యలపై ప్రాథమిక స్థాయిలోనే ఎదుర్కొని గ్రామాలను శుభ్రంగా ఉంచేందుకు స్థానిక ఎస్డబ్ల్యూఎంపీసీ నందు విలేజ్ ఈమర్సన్, హ్యాండ్స్ ఆన్ శిక్షణ తరగతులను మూడు రోజులపాటు డివిజన్ పరిధిలోని ఎంపీడీవోలకు, పంచాయతీ కార్యదర్శులకు టీఎల్సిల చేత శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన సదస్సును నిర్వహించారు. బుధవారం శిక్షణ తరగతులు చివరి రోజు కావడంతో జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ శిక్షణ తరగతులను పరిశీలించారు.డిపిఓ భాస్కర్ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉండేందుకు డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు కీలకమని కీలకమని అన్నారు. గ్రామస్థాయిలో త్రాగునీరు పారిశుద్ధం, చెత్త సేకరణ వివిధ వివిధ అంశాలపై ఇంటింటి సర్వే నిర్వహించాలని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి సంపద సృష్టించేందుకు అనుగుణంగా, గ్రామాన్ని శుభ్రంగా ఉంచి గ్రామాభివృద్ధికి దోహదపడేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రభుత్వ నుంచి పారిశుద్ధం గురించి వచ్చే ఐవిఆర్ కాల్స్ పై ప్రజలు అవగాహన కల్పించి ఎలాంటి కంప్లైంట్లు రాకుండా చూసుకోవాలన్నారు. డివిజన్ స్థాయిలో డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి



**దేవనకొండ, జనవరి 21, ప్రభాతవార్త;** తెర్నెకల్ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెర్నెకల్ గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్, దేవనకొండ మండలా ధ్యక్షులు భర్త దాసరి లుముంబా పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామంలో ఉపాధి నిధులు రూ.20 లక్షలతో రామమ్మపేటలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు వేసేందుకు తెర్నెకల్ గ్రామసర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్ దేవనకొండ మండలా ధ్యక్షులు భర్త దాసరి లుముంబాతో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో కనీస సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటా మన్నారు. కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయిస్తామన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ నామాల శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ కురువ ఈరన్న, వాల్మీకి రాఘవేంద్ర, సచి వాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ అశోక్, వైసీపీ నాయకుఉలు రామానాయుడు, వెంకటరాముడు, చెరువు దొడ్డప్ప, చాకలి బడేసాబ్, మాల పెద్దయ్య, లింగన్న, యేసేపు, వాల్మీకి చెన్ను పాల్గొన్నారు.

## ఎపిడబ్ల్యుఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**గూడూరు,జనవరి 21, ప్రభాతవార్త ః** గూడూరు పట్టణంలో బుధవారం ఎపిడబ్ల్యుఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల ఎపిడబ్ల్యుఎఫ్ కార్యవర్గం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారుల సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎంతో అట్టాహాసంగా నిర్వహించారు. గూడూరు తాహశీల్దార్ వెంకటేశ్వరనాయక్, సబ్‌రిజిస్ట్రార్, గూడూరు ఎస్.ఐ రాజాకుల్లాయప్ప, నగర పంచాయతీ కమీషనర్ రమేష్‌బాబులు హజరయ్యారు. మండల ఎపిడబ్ల్యుఎఫ్ అధ్యక్షులు దౌలత్‌భాష, గౌరవ అధ్యక్షులు శరత్‌బాబు, మండల ఉపాధ్యక్షులు ప్రభాకర్, మహబుబ్ భాషా, కిరణ్,అబ్దుల్ లతీఫ్,షేకా వలి, రాజశేఖర్, ఇసాక్, ఇస్మాయ్, ఎర్రన్నలు పాల్గొన్నారు. కార్యవర్గం సభ్యులు అధికారులకు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## జనావాస ప్రాంతాలల్లో రైతు బజార్ నిర్వాహకాలు వద్దు



**కోడుమూరు,జనవరి 21, ప్రభాతవార్త ః** జనావాసాలకు ఉపయోగపడే స్థలాలను రైతు బజార్ నిర్వాహకాలు వద్దని స్థానిక ప్రజలు కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భాగ్యరత్నకు వినతి పత్రంను అందజేశారు. పాలక ప్రభుత్వాలతో పాటు,ప్రైవేట్ సంస్థల ద్వారా ప్రజలకు అందించే సమావేశాలు, సభలు, ప్రదర్శనలకు ఉపయోగపడే స్థలాలను వ్యాపారాలకు ఉపయోగించడం సబబుకాదన్నారు. ఇలాంటి స్థలాలను రైతు బజార్‌లకు ఉపయోగిస్తే వారానికోసారి నిర్వహించే సంతమార్కెట్ నిర్వాహకాలను ఎక్కడ నిర్వహించుకోవాలన్నారు. ఈ నిర్ణయంపై మండల స్థాయి అధికారుల ఆలోచనను వెంటనే విరమించుకోవాలన్నారు. అంతే గాక ప్రస్తుతం ఇక్కడ వారినికోసారి జరిగే వారపు సంతకు ఉన్న అరకొరపు స్థలంలోనే వారపు సంతల నిర్వహణ జరుగుతోందన్నారు. ఇలాంటి ఇరుకైన స్థలాలల్లో రైతు బజార్‌లను నిర్వహిస్తే ఇబ్బందులు కలిగే అవకాశాలున్నాయన్నారు. రైతు బజార్ ఏర్పాటుకు అనువైన స్థలాలు గుర్తించిన స్థలాలల్లో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ విషయంపై పంచాయతీ వర్గం కూడా ఆలోచన చేయడంతో పాటు వారపు సంత స్థలాలను రైతు బజార్‌కు ఉపయోగించరాదనే విషయంపై తీర్మాణం చేయాలని సర్పంచ్‌కు వినతి పత్రంను అందజేశారు. పంచాయతీ పాలకవర్గంకు వినతి పత్రం అందించిన వారిలో శ్రీ చౌడేశ్వరీదేవి తిరుణాల ఉత్సవ కమిటి సభ్యులు లాయర్ ప్రభాకర్,నర్రా సుధాకర్,డాక్టర్ షాకీర్, బోయ బలరామ్, దయాకర్, ఆకుల నాగరాజు, రాఘవేంద్ర, ఈరన్న, గోవింద్, వెంకటేశ్వర్లు, శ్రీనువాసులు, ఏకాంబరంలు ఉన్నారు.

## రక్తదాన శిబిరానికి స్వచ్ఛందంగా తరలి రావాలి..!



**పెద్దకడబూరు, జనవరి 21, ప్రభాతవార్త :** టిడిపి యువనేత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నార లోకేష్ జన్మదిన సందర్బంగా ఈనెల 23న టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కోసిగి లో జరిగే రక్తదాన శిబిరానికి మండలంలో ఉన్న టిడిపి యువత స్వచ్ఛందంగా తరలిరావాలని చిన్న తుంబలం సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప కోరారు ఆయన మాట్లాడుతూ కోసిగిలో ఎల్లమ్మ గుడి దగ్గర శుక్రవారం ఉదయం 8 గంటల నుండి నియోజకవర్గస్థాయిలో భారీ ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదానం చేసేందుకు పెద్దకడబూరు మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న యువత ముందుకు వచ్చి రక్తం దానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడుదాం అన్నారు రక్తదానం కార్యక్రమంలో నాలుగు మండలాల లో పెద్దకడబూరు మండలం నుండి యువత భారీ సంఖ్యలో పాల్గొని ఆదర్శంగా నిలుద్దాం అన్నారు

## టీడీపీ కార్యకర్తను పరామర్శించిన నరవ..



**పెద్దకడబూరు, జనవరి 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మండల యూనిట్ ఇన్చార్జి తలారి అంజిని టిడిపి రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు బుధవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు తలారి అంజి అనారోగ్యంతో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు పరామర్శించి అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం చేయించుకుని త్వరగా కోలుకోవాలని వారు కోరారు.

## శనగలు, కందుల నూర్పిడి మిషన్ పరిశీలన



**మద్దికెర, జనవరి 21, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన మద్దికెరలో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజస్ యూనిట్‌ను డీపీఎంయూ నరసమ్మ పరిశీలించారు. డీఆర్‌డీఏ వెలుగు వారి ఆధ్వర్యంలో కెనరా బ్యాంకు వారి సహకారంతో శనగలు, కందుల నూర్పిడి చేసే మిషన్ గ్రామ సంఘం సభ్యులు ఏర్పాటు చేసుకున్నారు. ఏపీఎం రామాంజనేయులు, బ్యాంకు మేనేజర్ ఇమ్రాన్, సీసీ గోవిందు, రాజన్న, వీఓఏ మహేష్ ఉన్నారు.

## అత్యుత్తమ వ్యక్తీకరణ సూచించేందుకే.. జెనీత్ బ్లాక్ విడుదల

**కర్నూలు, జనవరి 21, ప్రభాతవార్త :** అత్యుత్తమ వ్యక్తీకరణ సూచిం చేందుకే..జెనీత్ బ్లాక్ ఎడిషన్ ను విడుదల చేసినట్లు పేర్నాడ్ రికార్డ్ ఇండియా సిఎంవో దేబా శ్రీ దాస్ గుప్తా చెప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాధారణత్వం అనుసరించే వారికోసం జెనిత్ బ్లాక్ రూపొందించబడిందని అన్నారు. నిజంగా సాటిలేని సొంతం చేసుకునే విలక్షణతతో రాజులేని నాణ్యతను మిశ్రమం చేసే మెరుగైన అనుభవం అన్నారు. బ్లెండర్స్ ప్రైడ్ దేశంలో తమ యొక్క ప్రమాణాలు పునర్నిర్వచించడాన్ని కొన సాగి స్తుందని అన్నారు. ఈ ఏడాది ఆశయం, విలక్షణత, హస్త కళా నైపుణ్యాన్ని తెలియచేసే ఒక అందమైన శైలి ద్వారా తన ప్రధానమైన విలువలు నిజం చేస్తుందని అయన అన్నారు.

## నాటి నేటి రుద్రమదేవి హసీనా



**కర్నూలు సీటీ, జనవరి 21, ప్రభాతవార్త :** నాటి నేటి రుద్రమదేవి హసీనా బి ఎస్ జిటి అల్లూరు కర్నూలు జిల్లా రంగస్థల కళాకారుల వేదిక అధ్వర్యంలో కర్నూలులోని టి జి వి కళా క్షేత్రంలో నిర్వహించిన జాతీయస్థాయి ఏకపాత్రాభినయం పోటీలో పాల్గొని నాటి నేటి రుద్రమదేవి ఏకపాత్రాభినయంతో అందరి ప్రశంసలు అందుకున్నారు. ప్రత్యేక బహుమతి సత్కారాన్ని శ్రీ .గౌ చంద్రశేఖర కల్కుర , డీఎస్పీ శ్రీ గౌ.మహబూబ్ బాషా, టి.జి.వి కళా క్షేత్ర అధ్యక్షుడు శ్రీ గౌ పత్తి ఓబులయ్య అధ్యక్షులు షఫీయుల్లా, శ్రీ గౌ శ్రీనివాసులు హనుమంత రావు చౌదరి ప్రముఖుల చేతుల మీదుగా సత్కారాన్ని పొందారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెర్సీ ఇమ్మాన్యుయేల్, ప్రసాద్.. ఉపాధ్యాయ బృందంమరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయురాలు హసీనా మాట్లాడుతూ చరిత్ర లోని మహిళా మణులను వారి త్యాగాలను మర్చిపోకూడదు, విద్యార్థులకువారి గురించి తెలపాలి అనేదే తన ప్రయత్నం అని అన్నారు.

## వైయస్సార్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం



**బనగానపల్లె, జనవరి 21, ప్రభాతవార్త :** జనవరి 23శుక్రవారం ఉదయం 900 గంటలకు బనగానపల్లె పట్టణం సి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ పార్టీ నియోజకవర్గ స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లాప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామమోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా వైఎస్సార్సీపీ పరిశీలకురాలు కల్పలతా రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు భూమా కిషోర్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారని సమావేశానికి నియోజకవర్గం లోని నియోజకవర్గ కమిటీ కన్వీనర్లు, సభ్యులు,మండల కమిటీ కన్వీనర్లు,సభ్యులు,జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి సభ్యులు,గ్రామ పంచాయతీ పరిశీలకులు,బూత్ కమిటీ కన్వీనర్లు,సభ్యులు,అన్ని అనుబంధ సంఘాల కన్వీనర్లు, సభ్యులు, పార్టీ జడ్పీటీసీ లు,ఎంపిటిసి లు,ఎంపీపీ లు,వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్ లు,వార్డ్ మెంబర్‌లు, సోషల్ మీడియా ప్రతినిధులు అందరూ తప్పక హాజరు కావలయునని కోరారు.

## తలారి హరి గోపాల్ మృతి

: మాజీ ఎమ్మెల్యే సంతాపం



**బనగానపల్లె, జనవరి 21, ప్రభాతవార్త :** మండలం లోని జంబులదిన్నె గ్రామానికి చెందిన తలారి హరిగోపాల్ ( 25 ) అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. తలారి హరి గోపాల్ మృతి చెందిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలుసుకొని వారి స్వగృహమునకు వెళ్లి మృతదేవానికి పూల మాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు యన్నం సుబ్బారెడ్డి మధుయాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 21, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు ఒంగోలు వాస్తవ్యులు డి.శివకృష్ణ అనుదాత రూ.1,00,001/–ల విరాళమును పర్యవేక్షకులు కె.అయ్యన్నకు అందజేసారు. దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## 100రోజుల ప్రణాళికను అమలు చేయాలి

– ఎంఈఓ సుభాన్



**పగిడ్యాల, జనవరి 21,ప్రభాతవార్త :** 225–26 విదాయసంవత్సరానికి మార్చినెలలో నిర్వహిస్తున్న 10వతరగతి పరీక్షల ఉత్తీర్ణతశాతం పెంపొందించేందుకు 100రోజుల పక్కా ప్రణాళికను అమలు చేయాలనీ మండల విద్యా శాఖాధికారి పి.సుభాన్ తెలిపారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం మధుసూధనరావు అధ్వర్యంలో టీచర్ శశిరేఖబాయి నిర్వహిస్తున్న జూవాలజి పరీక్షలను ఎంఈఓ పర్యవేక్షించారు. బుధవారం ఎంఈఓ పి.సుభాన్ మాట్లాడుతూ ప్రతిరోజు జరిగే పరీక్షలలో విద్యార్థులు శ్రద్ధపెట్టి అన్నింటికి సమాధానాలు రాయడం ద్వారా విద్యార్థులకు పరీక్షలు అంటేభయం పోతుందన్నారు. మంచి మార్కులు సాధించడానికి అవకాశం కలదనీ ప్రతి స్లిప్‌టెస్ట్‌లోని అన్ని ప్రశ్నలకును భాగా అర్థం చేసుకొని ప్రతి విద్యార్థి క్రమపద్ధతిగా చదివితే మంచి మార్కులసాధించడమేకాక పబ్లిక్ పరీక్షలంటే భయం లేకుండా సంతోషంగా రాయగలుగుతారనీ కమీషనర్ ఆఫ్‌స్కూల్ ఎడ్యుకేషన్ విజయరామారాజు ఎంతో ముందుచూపుతో విద్యార్థుల బాగుకోసం తెచ్చిన ఈ చక్కని 100రోజుల ప్రణాళిక అన్నారు. ఉపాధ్యాయలోకానికి విద్యార్థులకు సులభంగా నేర్చుకోవడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. గత సంవత్సరం కంటే ఈ విద్యాసంవత్సరం మెరుగైన ఫలితాలును అశించవచ్చన్నారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని విద్యాశాఖాధికారులు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయయలోకం స్వాగతిస్తుందనీ ఎంఈఓ పి.సుభాన్ తెలిపారు.

## కల్వర్టు సమస్యను పరిష్కరించాలని వినతి



**హొళగుంద, జనవరి 21, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని ఈబీసీ కాలనీలో కల్వర్టు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌ను ఎస్‌డీపీఐ కార్యకర్తలు కోరారు. ఈ మేరకు బుధవారం పంచాయతీ కార్యదర్శిని కలిసి వినతి పత్రం అందించారు. ఈబీసీ కాలనీలో మన వార్డు మన బాధ్యత అనే నినాదంతో ఎస్‌డీపీఐ కార్యకర్తలు సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఈబీసీ కాలనీ 4వ లైన్‌లో బీటీ అబ్దుల్లా ఇంటి పక్కన పెద్ద డ్రైనేజీ ఉందని, కానీ దానికి కల్వర్టు సౌక్యం లేకపోవడంతో ఆ లైన్‌లో ఉండే ప్రజలకు, చిన్నారులు తిరగడానికి చాలా ఇబ్బందిగా మారిందన్నారు. వెంటనే కల్వర్టు వేసి ఈ సమస్యను పరిష్కరించాలని ఎస్‌డీపీఐ వార్డు ఇన్‌చార్జిలు బాషా, రహంతుల్లా, ఎస్‌డీపీఐ కార్యకర్తలు, కాలనీవాసులు, గ్రామ పంచాయతీ కార్యదర్శిని కోరడం జరిగిందన్నారు. వార్డు ఇన్‌ఆర్జి బాషా, రహంతుల్లా, నజీర్, నిసార్, సమీవుల్లా, అసీఫ్ పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించాలి



: కళాశాల కరస్పాండెంట్ దైవాధీనంరెడ్డి

**ఆదోనిలీగల్, జనవరి 21, ప్రభాతవార్త;** రాయలసీమ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు స్థానిక ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను కళాశాల కరస్పాండెంట్ దైవాధీనంరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని, మంచి ప్రతిభ కనబరిచి యూనిరవ్సిటీ జట్టును పటిష్టం చేయాలని ఆకాంక్షించారు. మొదటి సెషన్‌లో రాయలసీమ యూనివర్సిటీ టీం మరియు ఉస్మానియా కాలేజ్ కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో రాయలసీమ యూనివర్సిటీ 8 పరుగులు తేడాతో విజయం సాధించింది. ఇందులో రామ్‌నాథ్ 47 పరుగులు సాధించడం జరిగిందన్నారు. మరొక మ్యాచ్‌లో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మరియు సాయి కృష్ణ డిగ్రీ కాలేజ్ కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత 16 ఓవర్లకు సాయికృష్ణ డిగ్రీ కాలేజ్ 127 పరుగులు చేయగా, ఆర్ట్స్ కళాశాల జట్టు 2 పరుగులు తేడాతో ఓటమి చెందింది. ఈ కార్యక్రమంలో రాయలసీమ యూనివర్సిటీ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శివకిషోర్, ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.కంబిరెడ్డి, సెలక్షన్ మెంబర్స్ డా.కళ్యాణ్ కుమార్, డా.మూర్తి, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఈనారీలు ప్రతి పొదుపు కుటుంబానికి పారిశ్రామిక కుటుంబంగా తీర్చిదిద్దాలి..



**కోవెలకుంట్ల, జనవరి 21, ప్రభాతవార :** పొదుపు సంఘాలకు సంబందించి వారి కుటుంబాని ఒకపారిశ్రామిక కుటుంబంగా తయారు చేసే బాద్యత ఈనారీలపై ఉందని యంపిడిఓవరప్రసాదరావు చెప్పారు. బుదవారము స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఈనారీ ఎపియం చంద్రశేఖరు అద్వర్యంలో ఈనారీలకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. యంపిడిఓ మాట్లాడుతూ ప్రతి పొదుపు కుటుంబానీ పారిశ్రామిక కుటుంబంగా తయారు చేసే బాద్యతలు ఈనారీలపై ఉందని చెప్పారు. ఈకార్యక్రమంలో సిసిలు, పొదుపులు ఈనారీలు పాల్గొన్నారున

## విద్యార్థులు అబ్దుల్ కలాం ఆదర్శంగా తీసుకోవాలి



**బనగానపల్లె, జనవరి 21, ప్రభాతవార్త :** మండలం లోని నందివర్గం ఎస్సీ హాస్టల్ నందు శ్రీ జె కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో పొద్దుటూరు పట్టణానికి చెందిన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు లాయర్ చక్రవర్తి సహకారంతో విద్యార్థులకు మొదటి ర్యాంకు వంద సూత్రాలు యండమూరి వీరేంద్రనాథ్ రచించిన పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం అబ్దుల్ కలాం విశిష్టతపై సదస్సు నిర్వహించడం జరిగినది.మొదట అబ్దుల్ కలాం చిత్రపటానికి బ్రహ్మానంద ఆచారి పూలమాల వేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద ఆచారి మాట్లాడుతూ విద్యార్థులు అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు అని చదువు ద్వారా ఏదైనా సాధించవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని ఆయన బోధనలు ప్రపంచాన్ని ఆదర్శం అని బ్రహ్మానంద చారి వరించారు నందివర్గం ఎస్సీ హాస్టల్ వార్డెన్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ మా విద్యార్థులకు మొదటి ర్యాంకు వంద సూత్రాలని యండమూరి వీరేంద్రనాథ్ పుస్తకాలు ఇచ్చిన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు లాయర్ చక్రవర్తికి కృతజ్ఞత తెలిపారు.విద్యా విశిష్టతను గురించి వివరించారు అనంతరం విద్యార్థుల పుస్తకాలు పంపిణీ చేశారు. పలుకూరు కరెంట్ రాజు భాస్కర్ రెడ్డి సుబ్బయ్య రాజు హాస్టల్ విద్యార్థులు సిబ్బంది వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్ పోటీలకు ఎంపిక



**కర్నూలు హాస్పిటల్, జనవరి 21, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూల్ మరియు నంద్యాల క్రీడాకారులు గత నెల డిసెంబర్ 24వ తేదీ కాకినాడ జిల్లా పెద్దాపురం జిల్లా జరిగిన రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ పోటీలలో కర్నూలు జిల్లా నుంచి మహిళల విభాగంలో వెంకటేశ్వరి మరియు అండర్ 16 బాలికల విభాగంలో లక్ష్మీ శాంతి మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎన్నికయ్యారని కర్నూలు జిల్లా ఆథెటిక్స్ కార్యదర్శి సి సుబ్బ రత్నాలు మరియు అథ్లెటిక్స్ సంఘం గౌరవ అధ్యక్షులు సి హర్షవర్ధన్ తెలిపారు, ఈ క్రీడాకారులు ఈనెల24న జార్ఖండ్ రాష్ట్రం రాంచిలో జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్స్ క్రాస్ కంట్రీ మీట్లలో పాల్గొంటారని తెలియజేశారు ఎంపిక పట్ల జిల్లా అథ్లెటిక్స్ సంఘం సభ్యులు అభినందించారు

## వికసిత్ భారత్ జి.రాం.జీ కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ కరపత్రాలు పంపిణీ



**పత్తికొండ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జి ర్యా జి పథకానికి పథకానికి వ్యతిరేకంగా సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి రవిచంద్ర ఆధ్వర్యంలో పత్తికొండ మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005 సంవత్సరంలో వామ పక్ష పార్టీలు చేపట్టిన ఎన్నో పోరాట ఫలితమే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అని అయితే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం దాని స్థానంలో వికసిత్ భారత్ జి రాం జీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదల వేతన ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తుందన్నారు. వికసిత్ భారత్ జి ర్యా జి పథకాన్ని రద్దు చేసేంతవరకు సిపిఎం పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దస్తగిరి,నరసన్న,గోపాల్ పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలను డ్రైవ్ మోడ్ లో పరిష్కరించాలి

: రీ సర్వే ప్రక్రియ లోటుపాట్లకు తావు లేకుండా నాణ్యత గా చేయాలి.

: రెవెన్యూ శాఖకు మంచిపేరు వచ్చేలా రెవెన్యూ అధికారులు పనిచేయాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.




**ఆదోని జనవరి 21 ప్రభాతవార్త :**

22 ఏ, చుక్కల భూములు, ఇనాం నుండి పట్టా, వెబ్ ల్యాండ్ కరెక్షన్ వంటి రెవెన్యూ సమస్యలను డ్రైవ్ మోడ్ లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై కలెక్టర్ ఆదోని డివిజన్‌కు సంబంధించిన రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో రెవెన్యూ శాఖ పనితీరుపై ప్రజల్లో సంతృప్త స్థాయి పెరగాలన్నారు. రెవెన్యూ శాఖకు మంచిపేరు వచ్చేలా రెవెన్యూ అధికారులు పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రెవెన్యూ క్లినిక్స్ , స్పెషల్ క్యాంపులు, డివిజన్ వారీగా రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలకు తక్షణ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందని, వీటి ద్వారా రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆదోని డివిజన్‌లో ఇనాం నుండి పట్టా భూములకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వీటిని డ్రైవ్ మోడ్ లో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే 22/ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల కారణంగా రైతులు తమ పిల్లల విద్య , వివాహ అవసరాల కోసం భూములు విక్రయించుకునే సమయంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలను సుమోటో గా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం పూర్తిగా పారదర్శకంగా జరగాలని, రైతుల నుండి ఈ-కేవైసీ తీసుకుని పాస్ బుక్ అందచేయాలని సూచించారు.. డబ్బులు అడిగితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. ఫిబ్రవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వవద్దని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, డివిజన్ లోని అన్ని మండలాల తహసీల్దార్లు, డిటి లు, సర్వేయర్ లు, కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది, మండలాలకు చెందిన రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఆదోని మున్సిపల్ కార్యాలయం లో ఆదోని డివిజన్ కు సంబంధించిన ఇళ్ల నిర్మాణాల పురోగతి పై మున్సిపల్ కమిషనర్ లు,ఎంపిడిఓ లు, హౌసింగ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏజెన్సీ లతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకద్రోహం.. దొంగతనం చేసిన వ్యక్తులు అరెస్ట్



**కర్నూలు అర్బన్ జనవరి 21 ప్రభాతవార్త :**

కోడుమూరు రోడ్ లో మహేక్ ఎంటర్ప్రైసెస్ సానిటరీ షాప్ ను నిర్వహిస్తున్న యజమాని సల్మాన్ బాషా అందులో పని చెయడానికి గుమస్తా గా ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి ని నియమించుకొని నెలకు రూ. 10 వేల జీతం ఇస్తూ,సదరు గుమస్తా మీద పూర్తి నమ్మకంతో షాపు నిర్వహణ అంతా అతనికి వదిలేసి తన పర్సనల్ పనుల మీద ఎక్కువగా బయట తిరుగుతూ ఉండాల్సి వచ్చేది, ఇదే అదనుగా భావించిన గుమస్తా ప్రవీణ్ కుమార్, యజమానికి అనుమానం రాకుండా, అతనికి తెలియకుండా తన స్నేహితుడైన పవన్ కళ్యాణ్ అనే ఆటో డ్రైవర్ తో మాట్లాడుకొని గత 5 నెలలుగా ఇద్దరూ కలిసి యజమాని లేని సమయం లో సదరు షాపు లోని సానిటరీ వస్తువులు ట్యాప్స్, వాష్ బేసిన్ లు, హ్యాండ్ వాష్ బేసిన్స్, కిచెన్ ఐటమ్స్ ఇలా ఇంటికి సంబంధించిన రక రకాల వస్తువులను వీరు ఇద్దరు కలిసి దొంగలించి వారి యజమానే పంపించినట్టుగా బయటి వారిని నమ్మిస్తూ సుమారు రూ. 7 లక్షల విలువ చేసే వస్తువులను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారనీ, ఈ విషయాన్ని గమనించిన షాపు యజమాని సల్మాన్, నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు పై నమ్మకద్రోహం, దొంగతనం కింద కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు లో ఇద్దరూ నేరానికి పాల్పడినారు అని ధ్రువీకరించుకొని, వారిని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకొని విచారించామని నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ విక్రమసింహ తెలిపారు. ఈ సందర్భంగా వారు దొంగతనంగా అమ్ముకున్న వస్తువులను అన్నిటిని రికవరీ చేసుకొని సదరు యజమానికి అప్పగించి సదరు నేరానికి పాల్పడిన ఇద్దరిని రిమాండ్‌కి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు చంద్రశేఖర్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ జీనస్, కానిస్టేబుల్ మురళి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌ఎంపీ క్లినిక్‌లను ఆకస్మికంగా తనిఖీ

: అదనపు జిల్లా వైద్యాధికారిని

**పాములపాడు, జనవరి 21, ప్రభాతవార్త:**

పాములపాడు మండల కేంద్రంలోని ఆర్ఎంపి క్లినిక్‌లను జిల్లా అదనపు వైద్యాధికారిని శారదాబాయి ఆకస్మికంగా తనిఖీచేశారు. ఆమె ఆర్ఎంపి క్లినిక్‌లలో చేస్తున్న వైద్యాన్ని పరిశీలించి ఆర్ఎంపి డాక్టర్ల డిజిగ్నేషన్ వారి సర్టిఫికెట్లను పరిశీలించారు. ఆర్ఎంపి క్లినిక్‌లలో కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఏవరైనా గ్రామాల్లో మెడిసిన్ అమిృనట్లయితే వారిపై కఠినచర్యలుంటాయన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీచేసి రికార్డులను పరిశీలించి మందుల స్టాక్ వివరాలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారిని నాగలక్ష్మీదేవి పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా సాధనకు పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తాం -ఎమ్మెల్యే




**ఆలూరు,జనవరి 21,ప్రభాతవార్త:**

వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా అవసరం ఎంతైన ఉందని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. బుధవారం చిప్పగిరిలోని ఆయన స్వగృహంలో ఆదోని, ఆలూరు జేఏసీ నాయకులు ఎమ్మెల్యేను కలిసారు. ఈ నెల 24న తలపెట్టిన ఐదు నియోజకవర్గాల బంద్‌కు మద్దతు ఇవ్వాలని వారు ఎమ్మెల్యేను కోరారు. కూటమి ప్రభుత్వం ఐదు నియోజకవర్గాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఆదోని జిల్లా సాధనలో వైసిపి పార్టీ నుంచి పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటి సి.ఎం.పవన్ కళ్యాణ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాదవ్ దృష్టి సారించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చక పోతే భవిషత్తులో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోకనందరెడ్డి, కత్తి రామాంజనేయులు, భూసేష్, ఎల్లప్ప, రామలింగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మారెమ్మ దేవర ఉత్సవాలు

- అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన భక్తులు
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రదీప్‌రెడ్డి



**మంత్రాలయం, జనవరి 21, ప్రభాతవార్త;**

మండల పరిధిలోని ఖగ్గల్లు గ్రామంలో గ్రామదేవత మారెమ్మ దేవర ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. గ్రామపెద్దలు, ఆలయ అర్చకులు, అమ్మవారి భక్తుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరిగింది. దేవర ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి తదితర పూజలు చేశారు. మంగళవాయిద్యాలు, మేళతాళాలతో కుంభాభిషేకాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామాన్ని అన్నివిధాలుగా కాపాడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాఘవరెడ్డి, దశరథరెడ్డి, సురేంద్ర, చంద్ర, హనుమంతు, చిన్న ఉసేని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వసంత పంచమికి ముమ్మరంగా ఏర్పాట్లు

**కొత్తపల్లె, జనవరి 21, ప్రభాతవార్త:**

శ్రీశైలం దత్తత తరువాత రాష్ట్రంలో ఏకైక సర్వసతి కేంద్రమైన కొలనుభారతి క్షేత్రంలో తొలిసారి జరిగే వసంత పంచమి వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. శ్రీశైల ఆలయ ఈవో శ్రీనివాసరావు వసంత పంచమి ఉత్సవ ప్రత్యేక అధికారి ఏఈవో ఫనింద్రప్రసాద్‌ను నియమించారు. దీంతో ఆయన ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే కోనేరు శుభ్రం, క్యూలైన్ల ఏర్పాటు , ఆలయానికి వచ్చే దారి ఇరువైపుల శుభ్రం చేయించుపనులు పూర్తిచేశారు. దాంతో పాటు వసంత పంచమి ఉత్సవాల పోస్టర్‌లను ఆత్మకూరు, కొత్తపల్లి, శివపురం గ్రామాల్లో గోడలకు అతికించి విస్తృత ప్రచారం చేశారు. బుధవారం ఆర్డీఓ నాగజ్యోతి, తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరి, డిప్యూటి తహశీల్దారుపెద్దన్న, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్‌లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.



# ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు మెచ్చుకున్న.. స్కీం

- దివ్యాంగులను వదలని ధుర్మార్గులు
- కబ్జాదారులపై సి.ఎం.కు ఫిర్యాదు చేస్తా
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**నందికొట్కూరు,జనవరి 21,ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని దివ్యాంగులకు ఒకే చోట గృహాలు నిర్మించి, వారికి నైపుణ్య శిక్షణ కేం ద్రం ఏర్పాటు చేసి వారి జీవితాలకు భరోసా కల్పించేందుకు 2004లో భూమి కేటాయించి పట్టాలు ఎమ్మెల్యే గా పట్టాలు ఇచ్చానని దీనిని ఆనాటి ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినంధించారని సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. తమకు కేటాయించిన భూమిని కబ్జా చేస్తున్నారని దివ్యాంగులు బుధవారం బైరెడ్డికి రాజశేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో తన స్వగృహంలో దివ్యాంగుల సమక్షంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు టిడిపి నాయకులు దివ్యాంగులకు ఇచ్చిన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించడం దారుణమని ఇది పార్టీకి, సి.ఎం.కు చెడ్డ పేరు వస్తోందని దివ్యాంగులను కూడ వదలని దుర్మార్గులపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళుతానని ఆయన తెలిపారు. 2004లో పట్టణంలోని పగిడ్యాల రోడ్డులో సర్వే నెం. 229ఏ 12.5, 229బిలో 2.5 మొత్తం 14.10 సెంట్ల భూమిలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నియోజకవర్గంలోని దివ్యాంగులను గుర్తించి 450 మందికి అధికారుల సహకారంతో అనాడు నేను ఎమ్మెల్యే హోదాలో పట్టాలు ఇవ్వడం జరిగిందని, దీనిని అనాడు సి.ఎం. హర్షించి ఇది అన్ని నియోజకవర్గాలలో అమలు చేస్తే బాగుంటుందని తెలిపారన్నారు. ఎస్సీ నియోజకవర్గం ఏర్పడి ముగ్గురు ఎమ్మెల్యేలు పదవిలో ఉన్న వారు దివ్యాంగుల భూమి పై హానీ తలపెట్టలేదని అయితే ఈనాడు కొంత మంది నియోజకవర్గంలో భూముల ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై దివ్యాంగులు న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తున్నారని నేను వారికి అండగా నిలిచి న్యాయం జరిగేలా చూస్తానని, శ్రీఆంజనేయస్వామి మాన్యం అంటూ 22 ఏళ్ళ అనంతరం స్వార్థ నాయకులు కబ్జాకు పాల్పడడం మంచిది కాదని దీనిని ఎవరు హర్షించరన్నారు. త్వరలోనే సి.ఎం.ను కలిసి దివ్యాంగుల సమస్యను వివరించి నంద్యాల జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో దివ్యాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు పల్లె రఘురామిరెడ్డి, కౌన్సిలర్ చాంద్‌బాష, దివ్యాంగుల సంఘం నాయకుడు నాగన్న, విభిన్న ప్రతిభావంతులు భారీగా తరలిచ్చారు.

# బడుగు, బలహీనవర్గాలకోసం పాటుపడిన పార్టీ.. కాంగ్రెస్ పార్టీ

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయ క్రాంతినాయుడు

**హొళగుంద, జనవరి 21, ప్రభాతవార్త;**




బడుగు, బలహీనవర్గాల పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయ క్రాంతినాయుడు పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.అమానుల్లా ఆధ్వర్యంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయ క్రాంతినాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒక జాతీయ పార్టీ అని, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. రైతుల కోసం, రైతు రుణాల మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే మనందరి బాధ్యత అని చెప్పారు. అలాగే నాకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చిన రాహుల్‌గాంధీకి, పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గేకు, రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డికి, తనకు సహకరించిన జిల్లా నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అధ్యక్ష బాధ్యత తీసుకున్న తర్వాత జిల్లాలోని అన్ని గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కచ్చితంగా పోటీ చేయించి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ డీసీసీ అధ్యక్షులు సుధాకర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిపై.. ఆందోళన

- పాలకుల ప్రకటనలకు క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదు
- రాయలసీమ ప్రజల ఉద్యమానికి..మద్దతు
- రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ





**నంద్యాల, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిని పరిశీలిస్తే పాలకుల ప్రకటనలకు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులకు ఏమాత్రం పొంతన లేదని రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ పేర్కొన్నారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం అధ్యక్షురాలు ఝాన్సీ, ఏపీ రాష్ట్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి సురేష్, సమితి బృందంతో కలిసి వెలుగోడు రిజర్వాయర్, మద్రాసు కాల్వ, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, ఎస్సార్‌బిసి కాల్వల పరిస్థితిని క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా దశరథరామిరెడ్డి ఝాన్సీకి అయా ప్రాజెక్టులు, కాల్వల గురించి క్షేత్రస్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి సంపూర్ణంగా వివరించారు. ఈసందర్భంగా శ్రీమతి ఝాన్సీ మాట్లాడుతూ పాలకులు చేస్తున్న ప్రకటనలకు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులకు ఏమాత్రం పొంతన లేదన్నారు. 40 సంవత్సరాల క్రితం ప్రారంభించిన తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా కర్నూలు, కడప జిల్లాల్లోని సుమారు 2.75 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం అలాగే మద్రాసు నగరానికి తాగునీరు అందించడానికి లక్ష్యంగా పెట్టుకున్నప్పటికి నేటికి ఈప్రాజెక్టు పరిస్థితి అత్యంత బాధకరంగా ఉందన్నారు. అంజయ్య చేపట్టిన ఎస్సార్‌బీసీ కాల్వ ద్వారా బనకచర్ల నుండి గోరుకల్లు రిజర్వాయర్‌కు నీటిని తరలించి అక్కడి నుండి గాలేరు నగరి, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్స్ ప్రాతౌతాలకు నీరు అందించాల్సి ఉండగా కాల్వను 22 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పుచేసినప్పటికి అనేక ప్రాంతాల్లో ఉన్న అడ్డంకుల కారణంగా 8 వేల క్యూసెక్కులు కూడ తరలించలేని పరిస్థితి నెలకొందని తీవ్రంగా విమర్శించారు. అలాగే బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ నుండి 30 రోజుల్లో రాయలసీమకు 120 టీఎంసీల నీటిని తరలించాల్సిన నిర్మాణాలు పూర్తియినప్పటికి అక్కడికి నుండి రాయలసీమకు నీటిని తరలించేందుకు అవసరమైన తదుపరి పనులను పాలకులు చేపట్టకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు రాయలసీమ అభివృద్ధి కోసం అన్ని కార్యక్రమాలు తామే చేస్తున్నామని ప్రకటనలు పరంపర ఒకవైపు కొనసాగిస్తున్నా వాస్తవంగా రాయలసీమను నిర్లక్ష్యం చేస్తు కాలం గడుపుతున్న తీరును ఆమె తీవ్రంగా ఎండగట్టారు. ఈప్రాజెక్టుల సందర్శనలో సమితి కార్యవర్గ సభ్యులు భాస్కర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మహానందిరెడ్డిల ఆధ్వర్యంలో తెలుగుగంగ, ఎస్ఆర్‌బీసీ, కెసి కెనాల్ ఆయకట్టు రైతులు, నందిరైతు సమాఖ్య అధ్యక్షులు బెక్కం రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ మృతి.. బాధాకరం

- టీడీపీ సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య



**కౌతాళం రూరల్, జనవరి 21, ప్రభాతవార్త;**

మండలంలోని గోతులరెడ్డి గ్రామానికి చెందిన ఆంజనేయ మృతి బాధాకరమని టీడీపీ సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య వాపోయారు. మంగళవారం ఆంజనేయ గుంటూరులో ఆకస్మికంగా మృత్యువాతకు గురయ్యాడు. విషయం తెలుసకుఉన్న చూడి ఉలిగయ్య బుధవారం గ్రామంలో బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు. శాంతిని ఆకాంక్షిస్తూ ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు.ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. గ్రామ సర్పంచ్ లక్కే గోవిందు, శివ చూడి, మణికంఠ, సోమేష్, మహంతేష్, వీరేష్ తదితరులు నివాళులు అర్పించారు.

- బాధితా కుటుంబాన్ని పరామర్శించిన యువ నాయకులు సతీష్‌నాయుడు







మండలంలోని గుడికంబాలి, మదిరె-పొదలకుంట, కుంటనహాల్ గ్రామానికి చెందిన యువకులు పని నిమిత్తం కర్ణాటకకు వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా ఎదురెదురుగా రెండు బొలెరో వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఐదు మంది ప్రాణాలు కోల్పోయారు. కౌతాళం మండలానికి చెందిన ముగ్గురు యువకులు మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు సతీష్‌నాయుడు, మండలాధ్యక్షులు సురేష్‌నాయుడు గ్రామానికి చేరుకుని బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబ సభ్యులను ఓదర్చారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మట్టి ఖర్చులకు సాయం అందించారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ నాయకులు బోయ మారెప్ప, హాజీ, బాషా, రేణప్ప, మహాదేవ, అంబరేష్, ఉసేని, పంపాపతితాత, బసవరాజు, మారేష్, శరణయ్య తదితరులు ఉన్నారు.

# వార్త కథనానికి స్పందన

: ఆర్‌ఎంపీలకు నోటీసులు




**ప్యాపిలి, జనవరి21, ప్రభాతవార్త :**

అరకొర వైద్య పరిజ్ఞానం.. చికిత్సలు ఘనం..సైలెన్ బాటిల్ పెడితే.. పచ్చనోట్ల పండగే.. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఆర్ఎంపీలు..కమిషన్ల కోసం నిర్ధారణ పరీక్షలు..ఎంబిబిఎస్ లను తలదన్నే విధంగా వైద్యం అనధికారికంగా దోపిడీల పర్వాలు అన్న ప్రభాతవార్త కథనంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించారు. ప్రభాతవార్త కథనం స్పందించిన జిల్లా ఇమ్యునైజేషన్ డోన్ డివిజన్ పీహెచ్ సిల ప్రోగ్రామ్ అధికారి సుదర్శన్ బాబు బుధవారం ఆర్ ఎంపీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ డాక్టర్లు యాంటీబ్యాటిక్ డోసులను వాడ రాదని, ఇంజక్షన్ వేయరాదని తెలిపారు. సెలైన్ బాటిల్ పేషంట్లకి ఎక్కువ వాడుతున్నారని పిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఆర్ఎంపిలు ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేయాలని, మితిమీరిన వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి క్లినిక్ లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. పట్టణంలోని ఆర్ఎంపీ డాక్టర్లకు నోటీసులు జారీ చేశారు.. ఇంకపై మితిమీరిన వైద్యం చేస్తే జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్యాధికారి రాహుల్, సూపర్వైజర్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా మారెమ్మవ్వ దేవర

- దేవరలో పాల్గొన్న టీడీపీ ఇన్‌చార్జి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్



**దేవనకొండ, జనవరి 21, ప్రభాతవార్త;**

మండలంలోని పి.కోటకొండ గ్రామంలో బుధవారం మారెమ్మవ్వ దేవర ఘనంగా జరిగింది. ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లెపల్లి రంగడు పిలుపు మేరకు ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంతం శివప్రసాద్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా దేవరను జరుపుకోవాలని ప్రజలను కోరారు. అలాగే ఎంపీ బస్తిపాటి నాగరాజు కూడా మారెమ్మ దేవర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దేవర కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, టీడీపీ నాయకులు ఉచ్చీరప్ప, రామదాసుగౌడ్, బడిగింజల రంగన్న, రామారావునాయుడు, వెంకటస్వామిగౌడ్, ఆకుల వీరేష్, రాజగోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు భూమి పూజ

: టీడీపీ మండల అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి

**కొలిమిగుండ్ల, జనవరి 21, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వాసుపత్రి పక్కనున్న వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకునే భాగంగా కొలిమిగుండ్ల గ్రామంలో టీడీపీ కమిటీ ఆహ్వానం మేరకు మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి సీసీరోడ్డుకు భూమిపూజ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో దస్తగిరి బాబు, మండల ప్రచారకార్యదర్శి శివరామిరెడ్డి, ఏఈ అన్వర్ బాష, మరియు గ్రామ టీడీపీ కమిటీ సభ్యులు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

